కదలండి !

సాంఘిక,
ఆర్థిక పోరాటాలు
బొమ్మ బొరుసు వంటివి !

కదలిరండి !!

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాన్ని
రూపొందించకుండా
వ్యవస్థను మార్చటం కల్ల !

2017 ఫిబ్రవరి 11, 12 తేదీలు శని, ఆదివారాల్లో గుంటూరు జిల్లా, మంగళగిరి సమీపములోని చార్వాకాశ్రమంలో జరిగే

# 25వ జాతీయ నాస్తికమేళా

## రజతోత్సవములకు మీ మీ కుటుంబాలతో తరలిరండి...

ప్రియమైన నాస్తిక, భౌతిక, హేతువాద మిత్రులారా !

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల 2వ శనివారం, ఆదివారం నాడు మనం నిర్వహించుకుంటున్న నాస్తికమేళా 25 సంవత్సరాలను పూర్తి చేసుకుంటోంది. ప్రముఖ మార్క్సిస్టు, నాస్తికవాది చార్వాక రామకృష్ణగారు ప్రారంభించిన ఈ కార్యక్రమం వారు మన నుండి భౌతికంగా దూరమై 10 సంవత్సరాలు గడిచినా మీ అందరి సహాయ, సహకారాలతో నిరంతరాయంగా కొనసాగుతోంది. దీన్ని నిర్విరామంగా కొనసాగిద్దామని ప్రతినబూనుదాం.

నాస్తికమేళా ప్రారంభమైన సంవత్సరమే, 1992 డిసెంబరు 6న సంఘపరివార్ మూకలు 450 సంవత్సరాల నాటి చారిత్రక ప్రార్థనాలయమైన బాబ్రీమసీదుని కుప్పకూల్చిపారేశారు. ఆ సందర్భానికి ముందు నిర్వహించిన అద్వానీ రథయాత్రా విద్వేష ప్రచార ఉన్మాదంతో అనేక చోట్ల మత కలహాలు చెలరేగి వందలాదిమంది హతులైనారు. అనేక వేల మంది నిర్వాసితులైనారు. మసీదు విధ్వంసానంతర మతోన్మాద కల్లోలంలోనూ అదే కొనసాగింది. 1984లో కేవలం రెండే లోక్‌సభ సీట్లు వున్న భారతీయ జనతా పార్టీ, బాబ్రీ విధ్వంసానంతరం కేంద్రంలో అధికారిన్ని పట్టుకోగలిగారు. అధికారాన్ని సుస్థిరపరచుకోవటానికి కూడా మత విద్వేష రాజకీయాలనే ప్రయోగించి గుజరాత్ రాష్ట్రంలోనూ, 2014లో పార్లమెంటులో మూడింట రెండువంతులు మెజారిటీ సాధించుకోవటానికే ఒక సాధనంగా చేసుకున్నారు.

2015, 2016 సంవత్సరాలలో వచ్చిన గోదావరి, కృష్ణానదీ పుష్కరాల పేరుతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ప్రజలలోని వెనుకబాటుతనాలనూ, మౌఢ్యాలనూ, మత విశ్వాసాలనూ తమ ఆర్థిక రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారు. కేవలం పరిపాలనా బాధ్యతకే పరిమితం కావాల్సిన పుష్కరాలు లాంటి సందర్భాలలో ముఖ్యమంత్రులే ప్రధాన నిర్వాహకులుగా మారిపోయి లౌకికరాజ్యాంగబద్ధ పరిపాలనా విధానాలకు తూట్లుపొడిచారు. ప్రజల వాస్తవిక జీవన సమస్యలైన అధిక ధరలు, నిరుద్యోగం, విద్య, వైద్యం, భద్రత గల జీవితాల్ని సమకూర్చలేని పాలకులు, స్వయంగా మూఢ విశ్వాస వ్యాపకులుగా మారి పోవటమన్నది వారి సుస్థిరతను కాక వారిని ముంచుతున్న రాజకీయ అభద్రతనే సూచిస్తోంది. పాలకులు, వారి మీడియా అనేక రూపాలలో వ్యాప్తిచేసి పెంపొందిస్తున్న అశాస్త్రీయ, అలౌకిక విశ్వాసాలూ ఆచారాలను ఎండగడుతూనే, పరిపాలకుల రాజకీయ మౌఢ్య వ్యాపారాన్ని కూడా గట్టిగా ఖండించాల్సి వుంది.

ఇటీవల ప్రధాని మోడీ 500, 1000 రూ.ల నోట్లను రద్దు పరిచిన తర్వాత మామూల గుడి గోపురాల నుండి ప్రముఖ దేవాలయాల హుండీల దాకా రద్దైన చెల్లని నోట్లతో నిండిపోయాయి. తాము చెల్లని నోట్లను హుండీలలో వేసినా ఆ సంగతి దేవునికి తెలియదని, అంతేకాక దేవుడు తమనేమీ చేయలేడనీ, అదే ప్రభుత్వ బ్యాంకులలో జమచేస్తే చిక్కులు వస్తాయనీ ఎంతో నమ్మకంగా ఉండబట్టే అలా జరిగింది. అదే సమయంలో చెల్లని నోట్ల ద్వారా తమ 'పుణ్యం ఖాతాలను పెంచుకోవచ్చుననీ ఆ భక్తులందరూ భావించటం ఎంత వాస్తవం ! మానవ ఊహలలో మాత్రమే వుండే పుణ్యాన్ని బొమ్మరూపంలోని దేవుడు తామిచ్చిన చెల్లని నోట్ల ద్వారా కలిగిస్తాడనేనది మౌఢ్యానికి ఆధునిక పరాకాష్ట. దేవుడు కేవలం 'మిథ్యా భావం' మాత్రమేననీ మానవుడే సత్యమూ, వాస్తవమూనని ఈ సంఘటన మనకు రుజువు పరచటం లేదా ? ఆధ్యాత్మిక వాదపు డొల్లతనానికి యింతకంటే ఉదాహరణ మరేంకావాలి !.

నేటి పతన సాంస్కృతిక విలువల కాలంలో లౌకిక భావాలూ, శాస్త్రీయ చింతనా, సామాజిక దృష్టి చాలా అవసరం. మన హేతువాద నాస్తిక మిత్రులమంతా వీటిని మరొకసారి చర్చించుకుని వివేచించుకోవటానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వారంతా ఈ మేళాకు తరలిరావలసిందిగా ఆహ్వానిస్తున్నాము. ఈ మేళాను విజయవంతంగా నిర్వహించటానికి హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలను అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

(త్రిప్పిచూడుము)

**11-2-2017 - శనివారం ఉదయం 10 గంటలకు**
ఉదయం 10 గంటలకు ప్రారంభం

స్వాగతం : **గోపు చంద్రరావు,** ప్రముఖ భౌతికవాది
ప్రారంభకులు : **సి.ఎల్.ఎన్. గాంధీ,** హైకోర్టు అడ్వకేట్
అధ్యక్షులు : కుల నిర్మూలన సంఘం
అధ్యక్షులు : **కె. అయ్యన్న,** నాస్తిక సమాజం అధ్యక్షులు

అంశం : ***హేతువాదం - నాస్తికవాదం - మానవ వాదం***
వక్త : **బాబు గోగినేని,** ప్రముఖ మానవవాది

**25వ నాస్తికమేళా రజతోత్సవాల సందర్భంగా వివిధ ప్రజా సంఘాల సందేశాలు.**

వక్తలు : **జి.డి. సారయ్య,** ప్రజా నాస్తిక సమాజం
**టి. శ్రీరామమూర్తి,** నాస్తిక సమాజం
**నార్నె వెంకట సుబ్బయ్య,** ఆం.ప్ర.హేతువాద సంఘం అధ్యక్షులు
**డా॥ విజయం,** నాస్తిక కేంద్రం
**కొత్తపల్లి రవిబాబు,** ప్రధాన సంపాదకులు : ప్రజాసాహితి
**సత్యరంజన్,** సాహితీ స్రవంతి
**అరసవిల్లి కృష్ణ,** విరసం
**పెనుగొండ లక్ష్మీనారాయణ,**
జాతీయ అధ్యక్షులు, అరసం
**కె. రామారావు,** ఐ.ఎఫ్.టి.యు.
**తుమ్మా భాస్కర్,** ప్రముఖ భౌతికవాది

**భోజన విరామం**

అధ్యక్షులు : **ఎం.ఎన్. బుద్ధ,** నాస్తిక సమాజం

అంశం : ***కుల సమస్య పరిష్కారం - మార్క్స్ - అంబేద్కర్***
వక్త : **డా॥ బి.వి. రాఘవులు,**
అధ్యక్షులు, మార్క్స్-అంబేద్కర్ అధ్యయన వేదిక

**25వ నాస్తికమేళా రజతోత్సవాల సందర్భంగా వివిధ ప్రజా సంఘాల సందేశాలు.**

**రాజేశ్వరి,** చైతన్య మహిళా సంఘం
**సి. విజయ,** స్త్రీ విముక్తి సంఘటన
**ఐ.వి.** సంపాదకులు, సైన్సు హేతువాదం మాసపత్రిక
**డి. హనుమంతరావు,**
సహాయ సంపాదకులు, స్వేచ్ఛాలోచన మాసపత్రిక
**ఎన్.హెచ్. అక్బర్,** విశాఖ పౌర హక్కుల సంఘం
**డాక్టర్ టి. రాజారావు,** పౌర హక్కుల సంఘం
**కె. యేసు,** ఓ.పి.డి.ఆర్.
**కృష్ణ,** కుల నిర్మూలన పోరాట సమితి
**డి. కొండారెడ్డి,** ప్రగతిశీల కార్మిక సమాఖ్య
**పి. ప్రసాద్,** ఐ.ఎఫ్.టి.యు.

కార్యదర్శి నివేదిక : **మోతుకూరి అరుణ్‌కుమార్,** నాస్తిక సమాజం.

విజయవాడ – గుంటూరు మధ్యలో మంగళగిరి కలదు.
మంగళగిరి పాత బస్టాండ్ నుండి నిడమర్రు,
చార్వాకాశ్రమానికి ఆటోలు, బస్సులు సౌకర్యం కలదు.

**12-2-2017 - ఆదివారం**
ఉదయం 10 గంటలకు ప్రారంభం

స్వాగతం : **పూట్ల మల్లేశ్వరి,** ప్రముఖ భౌతికవాది
అధ్యక్షులు : **ఎం.ఎన్. బుద్ధ,** నాస్తిక సమాజం

అంశం : ***నేత్రదానం, అవయవదానం, శరీరదానం***
వక్త : **పి. సుబ్బరాజు,** అధ్యక్షులు:నేత్రదాన ప్రోత్సాహక సంఘం

అంశం : ***సందేహాలు - సమాధానాలు***
వక్త : **బాబు గోగినేని,** ప్రముఖ మానవవాది

అంశం : ***శాస్త్రీయ దృక్పథం***
వక్త : **వి. బ్రహ్మారెడ్డి,** జాతీయ అధ్యక్షులు జనవిజ్ఞాన వేదిక

**భోజన విరామం**

అధ్యక్షులు : **డా॥ భాను ప్రసాద్,** తెలంగాణ హేతువాద సంఘం

అంశం : ***ప్రాచీన, నవీన భౌతికవాదులు***
వక్త : **కోయి కోటేశ్వరరావు,** లెక్చరర్, దళిత కవి,

అంశం : ***స్త్రీలు - బౌద్ధం***
వక్త : **ప్రొ॥ చల్లపల్లి స్వరూపరాణి,** ఏ.ఎన్.యు.
అంశం :

వక్త :

**వందన సమర్పణ : లతీఫ్,** నాస్తిక సమాజం

**రాత్రి 8 గం.లకు విశ్వ, మానవ పరిణామంపై లేజర్ షో**
**నిర్వహణ : ఎన్.హెచ్. అక్బర్**

పుస్తకావిష్కరణలు : **మూఢవిశ్వాస వనకుఠారం**
(పునర్ముద్రణ, రచన : చార్వాక రామకృష్ణ),

**నా అనుభవాలు – ఆలోచనలు**

రచన : కన్నెబోయిన అంజయ్య, ఆవిష్కరణ : కె. అయ్యన్న
ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి, ప్రజా నాస్తిక కళామండలి, ప్రజా కళాకారులు, ప్రజా కళామండలి, అరుణోదయ మరియు వివిధ ప్రజా సంఘాల కళాకారుల సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

## నాస్తిక సమాజం

వివరాలకు: **ఐ. సుధాకర్,** చార్వాకాశ్రమం,
నిడమర్రు పోస్ట్, మంగళగిరిమండలం, గుంటూరుజిల్లా.
సెల్ : 9290619550.